"కళానిధి" "మంత్ర శాస్త్ర పయోదధి"

"ఆగమ విద్వజ్జలధి" "సహృదయసుధి"

శ్రీమాన్ వేదాంతం అనంత పద్మనాభాచార్యుల వారికి

శ్రీ వైఖానస దివ్యసిద్ధాంత వివర్ధినీ సభ (తిరుమల)

శ్రీ వైఖానసాశ్రమములో

సన్మానమొనర్చిన సందర్భమున సహర్ష సమర్పిత

నమస్సుమాలు

రచన

శ్రీమాన్ బృందావనం రంగాచార్యులు

పరుచూరు

సమర్పణ

శ్రీమాన్ భట్టర్వైద్యవిద్వాన్ చెంచర్ల వేంకట శ్రీనివాసాచార్యులు

వణుకూరు

శ్రీ విజయతే

ప్రీణాతి యస్సుచరిత్రైః పితరం స పుత్రః



శ్రీ శ్రీనివాసశిల్ప

నిర్మాతా

బచ్చుపేట

వేదాంతం

అనంత

పద్మనాభాచార్యం

మచిలీపట్నం

శ్రీ హయగ్రీవ కరుణా విశేష వైభ
వాభ్యుదయ సముపేతుడనన్త పద్మ
నాభ విబుధ శిరోమణి నవ్యశోభ
నలరె సన్మానమంది శేషాచలమున.

ఇది వైఖానస గౌరవప్రగతియౌ నీ నూత్నసత్కారసం
పద నార్జించుటయే యదృష్టము, లసద్వైదుష్య వైశిష్ట్యమే
ముదమున్ బెంచును; నిక్కువమ్ముగన వామోదమ్ముజేకూర్చుని
య్యది శోభన్ ఘటియించు నిత్యముగ వేదాన్వాయోద్దీప్తికిన్.

ఖ్యాతి గాంచిన పండితాగ్రణి, కనన్త
పద్మనాభమనీషికి ప్రముఖ మంత్ర
శాస్త్రవేత్తకు, విజ్ఞానసాగరునకు
మాననీయున కివ్వి 'నమస్సుమాలు'

తురగాస్య నిరుపమ చరణారవిందార్చ
నామగ్న చిత్తమున్నతిని గూర్ప;
ఆగమ-శాస్త్ర మహత్తర పాండిత్య
బలము య-శో విభవమును బెంచ,
ఆదిత్య హృదయ నిరన్తర ధ్యానప్ర
శస్తి నవప్ర-శంసల నొసంగ;

జపతపానుష్ఠాన సముదాత్త భావన
సర్వత్ర విజయమున్ సంఘటింప;
సప్తగిరివాసు సత్కృపాశక్తి సకల
శక్తులన్ గూర్చి నీ కాత్మశక్తి నిడగ
నిత్య శుభముల గాంచుచు నియమపరుడ!
చల్లగా వంద యేండ్లు శోభిల్లుమయ్య!

మన వైఖానసపావనాశ్రమమునన్ మాన్యుల్ వదాన్యుల్ సుహృ
జ్జను లుద్ధండులు పండితుల్ గలసి యీ సన్మానమున్ సల్ప బూ
నిన లగ్నమ్ము మహోజ్జ్వలమ్మనుటహో! నిక్కమ్ము - వేదాన్తనం
దనమందారసమా కళారుచిరవిద్యాపుష్పకల్పద్రుమా!

చిరకాలమ్ము ప్రజాహితమ్మొకటె మీ చిత్తమ్మునన్ యోగసుం
దరనిష్ఠాత్మకమై రహింపగ మహోత్సాహమ్మునన్ శాస్త్రవా
దరుచుల్వన్నెలచిన్నెలన్వియ సూత్న స్వచ్ఛ తేజోవిశే
ష రహస్యార్థముల న్వచించుడు ప్రశంసల్గాంచుచున్

మించుచున్

శాంత కళాప్రపూర్ణము ప్రసన్నమనోహర మార్షధర్మవి
క్రాంతికి మూలకారణమఖండ శుభావహ వేంకటేశరూ
పాంతరమున్ సృజించిన కృతార్థుడ! నీ కృషి మెచ్చి దివ్య సి
ద్ధాంత వివర్ధి నీ సభ మహత్తర సత్కృషి సల్పె నీ కిదిన్

వర వేదాన్త మహోన్వయ ప్రతిభ సర్వస్వమ్మునన్తమ్ముగా
విరితావుల్ గురియింప యోగ్యతలకున్ విజ్ఞాన సంపత్తికిన్
పరమార్థమ్ము విశిష్ట శోభల సృజింపన్ పద్మనాభాఖ్యకే
చరితార్థత్వము గూర్చుకొంటివి నమస్కారమ్ము ప్రజ్ఞానిధీ!

ఇది బృందావన సమచయ,
మిది వినయమ్మునకు చిహ్నమిది మీయెడ మా
మదిలో గల గౌరవం సం
పద కక్షరరూప, మిది శుభప్రద మార్యా!

శ్రీ: శ్రీ: శ్రీ: శ్రీ: శ్రీ:

"వాని వంశంబు సఫల మెవ్వాని వలన
వంశమధికోన్నతి వహించి వన్నె కెక్కు"

తిరుమల
శ్రీ వైఖానసాశ్రమము
5-5-1979

*

శు భ మ్ భూ యా త్

శ్రీలక్ష్మీ హయవదనపాద పద్మే రుహ పరమాణువులు, సుధీజనవిధేయులు,
నిగమాగమోపాధ్యాయులు నగు

పండిత, వేదాంత అనంతపద్మనాభాచార్యులవారికి

తిరుమల, శ్రీవైఖానసాశ్రమము, శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ
వారిచే జరుపబడుచున్న సన్మాన సందర్భమున సమర్పింపబడిన.

పద్యసుమాంజలి

జయతు జయతు శ్రీమత్పద్మనాభాహ్వయోయం.
హయవదనపదాబ్జాను గ్రహప్రాప్త విద్యుఃః
నియమిత సకలాంగో నిర్మమోతత్వదర్శీ
నయవినయ మహౌ దార్యాదిసౌజన్యమూర్తిః॥

ముభమునదివ్యతేజమునమోఘపుబల్కులనాల్కయందునన్.
నిఖిలశరీరభాగములనేర్పుగదిద్దిన ఊర్ధ్వపుండ్రముల్.
ప్రఖరమనీష కంఠమున పాయనిశ్రీనలినాక్షమాలికల్
విఖనసమౌనిచంద్రుతలపింతువు చూచెడి సజ్జనాళికిన్॥

చదివి యనేక శాస్త్రముల సాధుజనావళిమెచ్చధాత్రులన్
సదమలదివ్యబోధల లసద్ధిషణాయుతసచ్చరిత్రులన్
విదితసమ స్తకర్ముల వివేకులుగా నొనరించునట్టి స
త్పదవిని నిచ్చగాంచితివపారయశంబు విపశ్చిదగ్రణీ ॥

ఎద్దాని నిర్మింప నిహసౌఖ్యములవీడి
తనసర్వ మెవ్వరుధారవోసి
ఎద్దానియున్నతి యిలవిఖినసకుల
జులకు భాగ్యమటంచుపలికెనెవరు.

ఎద్దానిఘనతనునే ప్రొద్దువర్ణించి
స్నేహార్ద్రహృదయుడైచెప్పెనెవరు
ఎద్ది కేంద్రమ్ముగ నెవ్వారు చాటిరి
సూత్ర ప్రశస్తిని సాంపుదనర

అట్టిభట్టార్య లక్ష్మయ్యాశ్రమం పు
ధ్యే యమారసి మొకిది న్యామనుచు
కార్యదర్శిగవిఖినసాచార్యుడిచట
జరుపు సన్మానఘనతను తరమెదెలుప ॥

పరమధన్యతగాంచితి పద్మనాభ
భాగవత ధర్మపధగామి భవ్యచరిత
మూర్తి నిర్మాణ కరణూత్న కీర్తిగాంచె
పరసుఖంబునకి దియునోపానమయ్యే ॥

ఇట్లు

రచయిత :-

దీవి వెంకటనరసింహాచార్యులు

సాహిత్యవిద్వాప్రవీణ, భాషాప్రవీణ,

రాష్ట్రభాషాప్రవీణ & హిందీప్రచారక్

శ్రీమద్బ్రహ్మానన్ద మహామండలి

విజయవాడ



బృందావన్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, బుట్టాయిపేట, మచిలీపట్నం. ✆ 21204, 27204